క్లుప్తంగా

ఇంట్లో అగ్నిప్రమాదం

- రూ.2.50లక్షల సామగ్రి దగ్ధం

గార్ల: ఇంట్లో దేవుడికి దీపం వెలిగించి పొలం పనులకు వెళ్లడంతో ప్రమాదవశాత్తు దీపం పరదాలకు అంటుకొని ఇంట్లో రూ.2.50లక్షల ఇంటి సామగ్రి దగ్ధమైన సంఘటన పెద్దకిష్టాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గార్ల మండలం పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన డి.రాజేందర్ భార్య విజయ ఇంట్లో దేవుడికి దీపం వెలిగించి పూజ చేసింది. అనంతరం ఇంటికి తాళం వేసి భార్యభర్తలు పొలం పనులకు వెళ్లారు. ఇంట్లో నుంచి పొగలు వస్తుండటంతో ఇరుగుపొరుగు వారు చూసి రాజేందర్‌కు సమాచారం ఇచ్చారు. ఫైరింజన్ వచ్చేసరికి అప్పటికే ఇంట్లో గల టీవీ, ఫ్రిజ్, ఫర్నీచర్, వంటసామగ్రి, దుస్తులు కాలి బూడిదయ్యాయి. ప్రభుత్వం ఆదుకొని ఆర్థికసాయం అందించాలని బాధితుడు రాజేందర్ కోరారు.

గుడుంబా పట్టివేత

డోర్నకల్: మండలంలోని ఫకీరాతండాలో డోర్నకల్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించి 10లీటర్ల గుడుంబాను పట్టుకున్నారు. డోర్నకల్ సీఐ బి.ఉపేందర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఫకీరాతండాలో దాడులు నిర్వహించి బాలు, శంకర్‌లపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపాడు.

రైల్వేస్టేషన్‌లో తనిఖీలు



డోర్నకల్: డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో శనివారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. డోర్నకల్ సివిల్ సీఐ బి.ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ పోలీసులు రెండు, మూడో నంబర్ ప్లాట్‌ఫాంలపై తనిఖీలు నిర్వహించారు. వైన్ షాపులో సీఐ తనిఖీలు నిర్వహించారు.

హామీలు అమలు చేయలేదు.. ఓట్లు ఎలా వేస్తాం

- ఎమ్మెల్యే కుమార్తె తేజస్వినిని నిలదీసిన గ్రామస్తులు



మహబూబాబాద్ రూరల్: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ కుమార్తె తేజస్విని మహబూబాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయోధ్య, సింగారం గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఓట్లు ఎలా వేస్తామని ప్రశ్నించారు. దళితబంధు, గృహలక్ష్మీ, 3 ఎకరాల భూమి ఎవరికి ఇచ్చారని, రోడ్లు వేయించలేదని, హామీలు అమలు చేయలేదు ఓట్లు ఎలా వేయాలంటూ ప్రజలు నిలదీశారు.

బీఆర్‌ఎస్‌కు సొసైటీ చైర్మన్ రాజీనామా



బయ్యారం: బీఆర్‌ఎస్ పార్టీకి బయ్యారం సొసైటీ చైర్మన్, మంత్రి సత్యవతిరాథోడ్ ముఖ్య అనుచరుడు మూల మధుకర్‌రెడ్డి శనివారం రాజీనామా చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే హరిప్రియ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కంబాలపల్లిలో తనపై చేసిన వ్యాఖ్యలు బాధించాయన్నారు. త్వరలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తామన్నారు. బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసినప్పటికీ ఇతర పార్టీలో చేరనని ఆయన ప్రకటించాడు.

వేంకటేశ్వరస్వామి రథ శావ



గార్ల: వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల అనంతరం గార్ల పురవీధుల్లో శనివారం రాత్రి వేంకటేశ్వరస్వామికి రథ శావను భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు పాల్గొన్నారు.

సన్మానం

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన గుగులోత్ కిషన్‌నాయక్‌ను శనివారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీరోలు మండల నోడల్ అధికారి లచ్చిరాం నాయక్, సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ హెచ్ఎం అమితాబచ్చన్, ఎస్ఎంసీ చైర్ పర్సన్ అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికలొస్తేనే హామీలు గుర్తుకొస్తాయా?

- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

గంగారం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికలు వచ్చినప్పుడల్లా కొత్త పథకాలు గుర్తుకు వస్తున్నాయని.. హామీ ఇస్తున్నారే తప్పా ఏ ఒక్క హామీ నేరవేర్చిన పాపాన పోలేదని ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. మండలంలోని దుబ్బగూడెం, మామిడిగూడెం, తాళ్లగుంపు, కాటినాగారం, కోమట్లగూడెం, చింతగూడెం, ఎల్లాపురం గ్రామాల్లో భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్, బీజేపీ, న్యూడెమోక్రసీ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని ఎమ్మెల్యే సీతక్క పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. నియోజకవర్గానికి సంబంధంలేని వ్యక్తులతో, డబ్బుల సంచులతో ప్రచారంలోకి దిగిన బీఆర్‌ఎస్ నాయకులకు ఈ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూన్నాళ్ల ముచ్చటగా మారిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగిళి, జెడ్పీటీసీ ఈసం రమసురేష్, ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య పాల్గొన్నారు.



గంగారం: మాట్లాడుతున్న సీతక్క

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

నెల్లికుదురు: బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే ఆగమైతమని, ఆధరించి గెలిపిస్తే అండగా ఉంటూ అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తానని మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతో మండలంలోని మేచరాజుపల్లి, పెద్దతండా, ఎర్రబెల్లిగూడెం, సొల్లతండా, బడితండా, కాచికల్, రామన్నగూడెం, చిన్ననాగారం గ్రామాలల్లో స్థానిక నాయకులతో కలసి విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం పలువురు బీఆర్‌ఎస్ నాయకులు జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద‌ర్‌రెడ్డి, మురళీనాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.



నెల్లికుదురు: ఎర్రబెల్లిగూడెంలో మురళీనాయక్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

కాంగ్రెస్‌లో చేరిక

తొర్రూరు రూరల్/పెద్దవంగర: వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగిరేయడం ఖాయమని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం బీఆర్‌ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీఎస్పీతోనే బతుకులు బాగుపడుతాయి

- పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పార్వతి

మరిపెడ రూరల్: బీఎస్పీతోనే బహుజనుల బతుకులు మారుతాయని బీఎస్పీ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి గుగులోతు పార్వతి అన్నారు. మండలంలోని తానంచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఆమె శనివారం పర్యటిస్తూ కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఏనుగు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు, నాయకులు శ్రీను, సువార్త, రాములు, కృష్ణమూర్తి, స్వరూప పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యం అందిస్తాం

కురవి: పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అందించాలంటే బీఎస్పీని గెలిపించాలని గుగులోత్ పార్వతీ అన్నారు. శనివారం సీరోలు మండల కేంద్రంతోపాటు రేకుల తండా గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. మిరప తోటల్లో పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి బీఎస్పీని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు పరశురాములు, శ్రీను, సువార్త, రాములు, కృష్ణమూర్తి, స్వరూప పాల్గొన్నారు.



కురవి: సీరోలు రేకుల తండాలో మిర్చి తోటలో కూలీలతో మాట్లాడుతున్న పార్వతి

‘రెడ్యా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి’

మరిపెడ రూరల్: డోర్నకల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని వీరారం సర్పంచ్ అజ్మీర పద్మ హరినాయక్, ఎంపీటీసీ అజ్మీర జిక్కినారాయణ అన్నారు. శనివారం పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగయ్య నర్సయ్య, మునేష్ పాల్గొన్నారు.

కురవి: రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్ అన్నారు. శనివారం మండలంలోని నేరడ శివారు ఎల్కచెట్టు తండా జీపీ పరిధిలోని తండాల్లో రెడ్యానాయక్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ అమిరిబాయి, నాయకులు రమేష్, భాస్కర్, సర్వన్ పాల్గొన్నారు.

డోర్నకల్: పెరుమాళ్లసంకీస గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రెడ్యానాయక్ విజయం సాధించాలని పూజలు నిర్వహించి, గ్రామంలో ప్రచారం చేశారు. 13, 14వ వార్డులలో కౌన్సిలర్లు పోటు జనార్దన్, పర్వీన్ సుల్తానా ప్రచారం నిర్వహించారు.

చిన్నగూడూరు: రెడ్యానాయక్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు రాంసింగ్ అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొమిరెల్లి, మల్లేశం, మల్లయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

‘విశ్వబ్రాహ్మణులకు ఎన్నికల్లో గుర్తింపు లేదు’

కేసముద్రం: విశ్వబ్రాహ్మణ మహాసభను విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు బొల్లోజు ప్రభాకర్‌చారీ పిలుపునిచ్చారు. శనివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బ్రహ్మంగారి గుడిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 5వ తేదీన హైదరాబాద్‌లోని నాగోల్‌లో సంఘం మహాసభ జరుగుతుందని తెలిపారు. మహాసభకు అధిక సంఖ్యలో కులస్తులు హాజరుకావాలన్నారు. రాష్ట్రంలో ఏడు శాతం ఉన్న విశ్వబ్రాహ్మణులకు సార్వత్రిక ఎన్నికల్లో సరైన గుర్తింపు ఇవ్వలేదన్నారు. శ్రీకాంతాచారి ఆత్మబలిదానం, ఆచార్య జయశంకర్‌సార్ ఉద్యమానికి ఊపిరిపోసిన మహానుబావులకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పత్తిపాక సీతారాములు, ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి పూర్ణచారి, ప్రధాన కార్యదర్శి అక్కర హరీశ్, కోశాధికారి కాయితోజు ఉమేష్, గుడి పూజారి బొల్లోజు చంద్రయ్యచారీ, నాయకులు కృష్ణమూర్తి, రాజు, వెంకన్న, సదయ్య, సూర్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

మావోయిస్టు కరపత్రాల కలకలం

కొత్తగూడ: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం మావోయిస్టు పార్టీ పేరుతో ముద్రించిన కరపత్రాలు కలకలం రేపాయి. బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని ముద్రించిన కరపత్రాలు మండలకేంద్రంలోని దుకాణాల ఎదురుగా, పొగుళ్లపల్లి, సాదిరెడ్డిపల్లి గ్రామాల్లో రోడ్డుపై వేసి వాటిమీద రాళ్లు ఉంచారు. మతతత్వ బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను తరిమి కొట్టాలని కరపత్రాల్లో పేర్కొన్నారు. మావోయిస్టు అగ్ర నాయకుడు యాప నారాయణ అలియాస్ హరిభూషన్ మృతిచెందడం, ఆయన భార్య సమ్మక్క జన జీవన స్రవంతిలో కలవడంతో కొత్తగూడ, గంగారం మండలాల్లో మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఉండవని భావించారు. ఏకంగా మండలకేంద్రంలో కరపత్రాలు తమ ఉనికిని చాటుకున్నారని చర్చ సాగుతోంది. కరపత్రాల నేపథ్యంతో అప్రమత్తమైన పోలీసులు కరపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.



మావోయిస్టు పార్టీ కరపత్రం

రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన హరిప్రసాద్‌రావు, నాయకులు

తొర్రూరు రూరల్: మండలంలోని సోమారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రావుతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శనివారం రాత్రి చేరారు. ఆయనతోపాటు సోమారం సర్పంచ్ తమడపెల్లి సంపత్, యూత్ మండల అధ్యక్షుడు కేశవ్‌యాదవ్, నాయకులు రాకేష్, మధు, దర్గయ్య, హుస్సేన్, రాజు, యశ్వంత్‌లు చేరినవారిలో ఉన్నారు.

మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్

కేసముద్రం: వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని మహబూబాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని నారాయణపురం, క్యాంపు తండా జీపీ, కల్వల, గాంధీపురం, ధర్మారతండా జీపీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ధర్మారంతండాలో ఓ యువకుడు ఉద్యోగాలు రావడం లేదంటూ ఎమ్మెల్యే ఎదుట నిరసన వ్యక్తం చేశాడు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్, జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు యాకూబ్‌రెడ్డి, దుర్గేష్, మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, హరీశ్‌నాయక్, సావిత్రమ్మ, రవీందర్ పాల్గొన్నారు.



కేసముద్రం: ప్రచారంలో మాట్లాడుతున్న బానోత్ శంకర్‌నాయక్

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

మహబూబాబాద్: శంకర్‌నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి 12వ వార్డులో ప్రచారం నిర్వహించాడు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్దన్, నాయకులు రవి, రాజు, గోపి పాల్గొన్నారు.

బీజేపీని ప్రజలు ఆదరించాలి

కేసముద్రం: బీజేపీని ప్రజలు ఆదరించాలని మహబూబాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని పెనుగొండ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పుడు హామీలతో గద్దెనెక్కిన బీఆర్‌ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి, మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



కేసముద్రం: ప్రచారం చేస్తున్న హుస్సేన్ నాయక్

కాషాయ జెండా ఎగురవేస్తాం..

దంతాలపల్లి: డోర్నకల్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరిపాలనంతా అవినీతిమయమే అన్నారు. పోలింగ్ బూత్‌స్థాయి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి నియోజకవర్గంలో పార్టీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, తాడపూర్ణచందర్‌రెడ్డి, మురళీ, శేఖర్, భద్రసేన, తదితరులు పాల్గొన్నారు.

యూజర్ చార్జీలు చెల్లించాలి

మహబూబాబాద్: రాష్ట్ర ప్రభుత్వం సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ రూల్ 2016 ప్రకారం పారిశుధ్య కార్యకలాపాలు, అభివృద్ధి పర్చుటకు హోటళ్లు తదితర షాపుల నుంచి యూజర్ చార్జీలు వసూళ్లు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ టి.ప్రసన్నరాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హోటళ్లు నిర్వహించే నిర్వాహకులు నెలకు రూ.1000, దాబా, స్వీట్, టీ, కాఫీ, ఫాస్ట్ ఫుడ్‌సెంటర్లు నిర్వహించే వారు రూ.500 చెల్లించాలన్నారు. సినిమా హాల్స్ యజమానులు రూ.1,500 బల్క్ వెస్ట్ జనరేటర్ (ఒక రోజు వందకేజీల కంటే ఎక్కువ చెత్త ఉత్పత్తి చేసేవారు) రూ.3000, వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహించే వారు రూ.1,000 చెల్లించాలన్నారు. పట్టణ వినియోగదారులు రుసుం చెల్లించి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

నెల్లికుదురు: పరిసరాల పరిశుభతతోనే ఆరోగ్యంగా ఉంటామని ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కవిరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామూర్తి, బాబు, యాకన్న, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనివాస్, సుధాకర్, స్పందన పాల్గొన్నారు.

గ్రామ అధ్యక్షుడిగా ముత్తయ్య

మహబూబాబాద్ రూరల్: మండలంలోని మల్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బెల్లి ముత్తయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పార్టీ మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి శనివారం తెలిపారు. కార్యక్రమంలో వేల్పుల శేఖర్, అంజిబాబు, సైదులు, కృష్ణ, శ్రీశైలం, వెంకన్న, యాకన్న, శంకర్, వీరన్న, రమేష్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల్లో పెట్రోల్ మాయం



బైక్‌లో పెట్రోల్ తీస్తున్న ఓ యువకుడు

కురవి: మండల కేంద్రంలో రాత్రి సమయాల్లో ఇళ్ల ముందు, ఆలయ సత్రాలు, లాడ్జీల ఎదుట పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాల్లో పెట్రోల్‌ను చోరీకి పాల్పడుతున్నారు. దీంతో అనుమానం వచ్చిన బైక్‌ల యజమానులు శనివారం సీసీ ఫుటేజీని పరిశీలించారు. కొందరు యువకులు గుట్టుచప్పుడు కాకుండా రాత్రి వేళ బైక్‌లు పెట్టిన చోటుకు వచ్చి పరిసరాలను పరిశీలించి పెట్రోల్‌ను చోరీ చేసినట్లు పుటేజీలో స్పష్టంగా కనిపిస్తుండడంతో సంఘటనపై వాహన చోదకులు ఇద్దరు కురవి పోలీసులను ఆశ్రయించనున్నట్లు సమాచారం. ఇదే విషయమై కురవి ఎస్సై గోపిని వివరణ కోరగా పెట్రోల్ చోరీ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

బయ్యారం: మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను గిరిజనశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఎర్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి సబ్జెక్టుల వారీగా సిలబస్, మెనూ, ఆరోగ్యం తదితర విషయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోటయ్య, ఉపాధ్యాయులు బాబు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను పరిశీలిస్తున్న అధికారి ఎర్రయ్య

సంక్షిప్త సమాచారం

లింగానాయక్‌కు డాక్టరేట్



మరిపెడ రూరల్: మండలంలోని బావోజిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకురాం తండాకు చెందిన గుగులోతు లింగానాయక్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నాడు. యూనివర్సిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళిసై రాజన్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దండెబోయిన రవీందర్, అడోబ్ కంపెనీ సీఈఓ శంతను నారాయణ చేతుల మీదుగా పట్టాను అందుకున్నాడు.

మినీ బ్యాంకు ప్రారంభం



గార్ల: గార్లలోని జైన్ మందిరం వద్ద పుల్లఖండం శిరీష మీసేవ కేంద్రంలో ఎస్‌బీఐ మినీ బ్యాంకును ఎస్‌బీఐ మేనేజర్ దిలీప్‌కుమార్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంకు పేమెంట్ అధికారి మనోజ్, సిబ్బంది సంపత్, నిర్వాహకుడు పుల్లఖండం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

డోర్నకల్: నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా రెడ్యానాయక్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ కోటిలింగం, మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, వార్డు కౌన్సిలర్లు శరత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు



మహబూబాబాద్ రూరల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మండలంలోని బోడగుట్ట తండ గ్రామం, మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అజ్మీర సురేష్ నాయక్, రవీంద్రాచారి, నర్సయ్య, నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వీరన్న ఉన్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గండి శ్రీనివాస్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేసినట్లు శనివారం తెలిపాడు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాటతీరు, వ్యవహారశైలి నచ్చకపోవడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించాడు. కార్యక్రమంలో కార్తీక్, కర్ర నర్సింహారెడ్డి, నర్సయ్య, యాకయ్య, రఘువీర్ పాల్గొన్నారు.

బావిలో పడి మహిళ మృతి

కేసముద్రం: ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని అర్పణపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిరుత మంజుల (42) ఉదయం కూలి పనికి వెళ్లింది. మధ్యాహ్న సమయంలో భోజనం చేయడానికి కాళ్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడింది. దీంతో నీటమునిగి మృతి చెందింది. మృతురాలికి 20 సంవత్సరాల క్రితం వివాహం కాగా, భర్తతో విభేదాల కారణంగా పుట్టింటి వద్ద ఉంటుంది. మృతురాలి సోదరుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కేసు నమోదు

గార్ల: మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో కాపుసారా కాచి విక్రయిస్తున్న బిచ్చాపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న శనివారం తెలిపారు.

అల్లుడి ద్విచక్రవాహనం దహనం చేసిన మామ



కొత్తగూడ: వ్యక్తిగత కక్షలతో అల్లుడి ద్విచక్ర వాహనాన్ని మామ కాల్చిన సంఘటన మండలంలోని ఆదిలక్ష్మిపురం గ్రామంలో శనివారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలక్ష్మిపురం గ్రామానికి చెందిన కుసుమ మల్లేష్ తన కూతురిని అదే గ్రామానికి చెందిన గోరంట్ల వేణు అనే వ్యక్తితో పదేళ్ల క్రితం వివాహం జరిపించాడు. వివాహ సమయంలో కొంత భూమిని పసుపుకుంకుమల కింద ఇచ్చాడు. వివాహం సమయంలో ఇచ్చిన భూమి తిరిగి ఇవ్వాలంటూ అల్లుడిపై గొడవలు పడుతూ.. మిర్చి పంటపై గడ్డిమందు పిచికారీ చేశాడు. వేణు ఇంటి ముందు ఉన్న పల్సర్ ద్విచక్రవాహనానికి నిప్పంటించి పారిపోయాడు. తన తండ్రే అల్లుడిని చంపాలనే ఉద్దేశంతో పొలం వద్ద విద్యుత్ వైర్లు అమర్చాడని కూతురి కాపురాన్ని నాశనం చేయాలని చూస్తున్నాడని ధనలక్ష్మి బోరున విలపించింది. కొత్తగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

అమరుల ఆశయ సాధనకు కృషి



మహబూబాబాద్ రూరల్: భారత విప్లవోద్యమంలో పేదల కోసం మరణించిన అమరుల ఆశయాల సాధన కోసం పాటుబడదామని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వీఎస్ లక్ష్మీపురం గ్రామంలో శనివారం అమరుడు కామ్రేడ్ సురేషన్న స్థూపంపై జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నరసయ్య, చింటూ, చంద్రయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.